తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న

సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

గురువారం | 27-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 40 | వెల : 06 రూ


### కోలాహలంగా

# మల్లన్న పెద్దపట్నం

## శివనామస్మరణతో మార్మోగిన పరిసరాలు




సిద్ధిపేట పవర్ దినపత్రిక: కొమురవెల్లి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, శివసత్తులు పెద్ద పట్నం తొక్కేందుకు పోటీపడ్డారు. తెల్లవారుజామున స్వామివారి పెద్దపట్నం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందుగా గర్భాలయంలో లింగోద్భవ కాలంలో స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను



కొమురవెల్లి పురవీధుల్లో భక్తుల జయజయ ధ్వానాల నడుమ ఊరేగించారు. తదుపరి తోట బావి వద్ద పెద్ద పట్నం కార్యక్రమాన్ని నిర్వహించారు.కోలాహలంగా సాగిన పెద్దపట్నం : సుమారు మూడు గంటలకు పైగా ఒగ్గు కళాకారులు పంచ వర్ణాలతో పెద్ద పట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణతో జాగారాలు చేసిన భక్తులు పెద్ద పట్నాన్ని తొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులకు అనుమతించడంతో ఒక్కసారిగా పట్నంలోకి దూసుకొచ్చారు.

# తెలంగాణ ప్రజలపై శివుడి దీవెనలు ఉండాలి


- ముల్లోకాలను కాపాడుతున్న శివుడి కరుణా కటాక్షాలు తెలంగాణ మీద ఉండాలన్న కేసీఆర్
- ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా దీవించాలని ప్రార్థించిన కేసీఆర్



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలకు ఆ అర్ధ నారీశ్వరుడి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి పండుగ సందర్భంగా శివభక్తులు ఉపవాస దీక్షను భక్తి శ్రద్ధలతో ఆచరించడం మన హిందూ సంప్రదాయం ప్రత్యేకత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మోరుమోగుతాయని ఆయన అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాచుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ శివుడి కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజల మీద ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ప్రార్థించారు.శివరాత్రి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. "ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివుడిని కొలిచే పర్వదినం మహా శివరాత్రి. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థిస్తూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు!" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. పరమశివుని ఆశీస్సులతో అందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని హరీశ్ రావు ట్వీట్ చేశారు

# ముగిసిన మహా కుంభమేళ

- కుంభమేళాకు 65 కోట్ల మందికి పైగా వచ్చారన్న యూపీ ప్రభుత్వం
- భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభా కంటే ప్రయాగ్‌రాజ్‌కు ఎక్కువ మంది వచ్చారని వెల్లడి
- చివరి రోజు భక్తులపై 20 టన్నుల పూలను జల్లినట్లు వెల్లడి




మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈరోజు మహాకుంభమేళా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులపై సుమారు 20 క్వింటాళ్ల పూలను హెలికాప్టర్లతో వెదజల్లినట్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈరోజు కుంభమేళా ముగుస్తోంది. ఈ నేపథ్యంలో యూపీ శాసనమండలిలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, మక్కాకు ఏడాదికి 1.4 కోట్ల మంది, వాటికన్ సిటీకి 80 లక్షలమంది వెళుతుంటారని గుర్తు చేశారు. అయోధ్యకు గత 52 రోజులలో 16 కోట్ల మంది వచ్చారని వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా ప్రకారం మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటల వరకు 1.32 కోట్ల మంది కుంభమేళాలో పుణ్యస్నానాలాచరించినట్లు వెల్లడించింది. భారత్, చైనా మినహా ప్రపంచంలోని అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు తెలిపింది. కుంభమేళాకు వచ్చిన భక్తుల సంఖ్య 65 కోట్లు దాటినట్లు తెలిపింది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు కుంభమేళాలో పుణ్యస్నానమాచరించినట్లు వెల్లడించింది. 37 వేల మంది పోలీసులు, 14 వేల మంది హోంగార్డులు కుంభమేళా కోసం విధులు నిర్వర్తించినట్లు తెలిపింది.

# మోదీతో సీఎం భేటీ..




ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు..ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా %యాదీజ% టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు.. ప్రధానంగా 5 అంశాలపై వినతులు సమర్పించారు సీఎం రేవంత్%ౌ% మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి సాయం చేయాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేస్ 2 కోసం రూ. 22 వేల కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.. రీజనల్ రింగ్ రోడ్డులో దక్షిణ భాగాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు.. డ్రై పోర్ట్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. మూసీ పునరజ్జీవన ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలన్నారు. గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసి ప్రాజెక్టు ఉంటుందని.. గోదావరి నదిని మూసితో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించాలని కోరారు. 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలన్నారు. వరద నివారణకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, కరకట్టల బలోపేతం చేయాలని.. దీనికోసం నిధులు కేటాయించాలని కోరారు.

# పరమశివుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి...



మహా శివరాత్రి శుభాకాంక్షలు. సిద్ధిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయం లో స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .ఈ సందర్భంగా సిద్ధిపేట కోటిలింగాల దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలని ఆకాంక్షించారు.. స్వామి వారి దయతో , కెసిఆర్ నాయకత్వం లో ఈ ప్రాంతం లో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు.. ప్రజలందరి పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: మహా శివరాత్రి సందర్భంగా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి లో స్వయం భూ రాజ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. భక్తులకు అందుతున్న సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచన.భక్తులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ చెపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.


# డీజేలు సౌండ్స్ బంద్

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు




సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ తేది 27-02-2025 ఉదయం 6:00 నుండి 14-03-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము మనీ శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం లో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్తులు మంగళహారతులతో సన్నాయి లతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు.

# సిద్ధిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లి విరియాలి...

- స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామి కి ఆహ్వానం...
- సమన్వయం తో ఉత్సవాలను నిర్వహించాలి...
- స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం ప్రకటించిన హరీష్ రావు .
- సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్ధిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ ఆలయం ఎంతో ప్రాచస్త్యం కలిగిఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు.. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదేవిదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు.. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు



శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి చె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు.. అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు..నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మ వెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య గారు ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు.. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యత లు తీసుకోని చేయాలని చెప్పారు.. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు.. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు...

# రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు

- బాధ్యత ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్
- ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ
- ఎస్ఎల్బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్



రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయి ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించి ఉండేవారని, కానీ ఆయన మాత్రం ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రమాదాన్ని పక్కన పెట్టి చక్కర్లు కొట్టే రేవంత్ రెడ్డికి పాలన అంటే ఏమిటో తెలుసా? అని మండిపడ్డారు. 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని తెలిపారు. రేవంత్ రెడ్డి చూడాల్సింది ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కాదని, కేసీఆర్ చెప్పిన వీడియోను చూడాలని అన్నారు. అప్పుడైనా కొంచెం విషయ పరిజ్ఞానం వస్తుందని అన్నారు.పనులు ఆగిపోవడం వల్ల ఎస్ఎల్బీసీలో బేరింగులు పని చేయడం లేదనడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు టెక్నికల్ అసెస్‌మెంట్, జీఎస్ఐ సర్వే ఏమైనా చేశారా? అని నిలదీశారు. లేక గుడ్డిగా కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారా? అంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేస్తే దాని గురించి మాట్లాడకుండా పనికిమాలిన లీకులు, అక్కరకు రాని చిట్‌చాట్ ఎందుకని విమర్శించారు.

# ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా

- ఢిల్లీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్
- ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి



ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ కమ్ రైల్ ప్రాజెక్ట్, డ్రైపోర్ట్, రక్షణ రంగ ప్రాజెక్టులకు సహకరించాలని, సెమీకండక్టర్ల ప్రాజెక్టు తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరతపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు. అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇక ప్రధానితో సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం అని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్ లదేనని అన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులు సాధించుకుని వస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అటు, బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారని, కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందారని వివరించారు. కేటీఆర్ బిజినెస్ పార్టనర్ కేదార్ దుబాయ్ లో అనుమానాస్పదంగా చనిపోయారని, ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు అని రేవంత్ వెల్లడించారు. ఈ మిస్టీరియస్ మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు జ్యుడిషియల్ ఎంక్వైరీ కోరడంలేదని నిలదీశారు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై ఇప్పుడేమీ మాట్లాడబోనని, ప్రాజెక్టులపై సాంకేతిక నివేదికలు వచ్చాకే మాట్లాడతానని అన్నారు.